పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలి : జిల్లా కలెక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 19, ప్రభాతవార్త: వజ్రోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు, జిల్లా జైలును సందర్శించి పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కందిలోని జిల్లా జైలును సందర్శించి ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత 75వ వజ్రోత్సవాల్లో భాగంగా ఈ నెల 8 నుండి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అనంతరం సంగారెడ్డిలోని రెండు వృద్ధాశ్రమాలను సందర్శించి వాటిలోని 115 మంది వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంచారు. కందిలోని జిల్లా జైలులోని 450 మంది ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంచి పెట్టారు. అక్కడ ఖైదీలతో మాట్లాడుతూ సత్ప్రవర్తనతో ఉండాలని మరల ఎలాంటి నేరాలు చేయకుండా ఉండాలని వారితో అన్నారు. మీరు మంచిగా ఉంటే త్వరగా విడుదల అవుతారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఎం రమణ కుమార్, అదనపు కలెక్టర్ రాజర్షి షా, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలుకు నూతనంగా 58 పోస్టులు మంజూరు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : మంత్రి హరీష్‌రావు చొరవతో జిల్లా జైలుకు నూతనంగా 58 పోస్టుల మంజూరయ్యాయి. కొత్తగా పోస్టులు మంజూరు చేయాలని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్ళడంతో జిల్లా జైలు అధికారుల ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీంతో ప్రభుత్వం జిల్లా జైలుకు కొత్తగా పోస్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 124 విడుదల చేసింది.

కొత్తగా మంజూరైన పోస్టులు వివరాలు

జిల్లా జైలుకు కొత్తగా మంజూరైన పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి. జైలు డిప్యూటి సూపరింటెండెట్ 1, సివిల్ అసిస్టెంట్ సర్జన్ 1, జైలర్ 2, డిప్యూటి సజైలర్ 1, సీనియర్ అసిస్టెంట్ 1, జూనియర్ అసిస్టెంట్ 1, ఫార్మసిస్ట్ గ్రేడ్2-1, ఎలక్ట్రిషన్ 1, చీఫ్ హెడ్ వార్డెన్ 1, హెడ్ వార్డర్ 11, వార్డర్ 29, ఫిమేల్ వార్డర్ 4, మేల్ నర్సింగ్ అర్డర్లీ 1, మోటార్ సైకిల్ అర్డర్లీ, 1, మోటారు సైకిల్ అర్డర్లీ 1, డ్రైవర్ 1, బార్బర్ 1 చొప్పున మొత్తం 58 పోస్టులు జిల్లా జైలుకు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ రాజర్షి షా

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 19, ప్రభాతవార్త:

శుక్రవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఫొటోప్రదర్శనను జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వెయ్యి అక్షరాలతో చెప్పలేని భావాన్ని ఒక్క ఫోటో తెలియజేస్తుందని అన్నారు. పాత రోజుల్లో ప్రపంచం ఎలా ఉంది, నేడు ఎలా ఉందనేది ఫోలో తెలియజేస్తుందని, చిన్నప్పుడు మనం ఎలా ఉన్నాము, ఇప్పుడు ఎలా ఉన్నామనేది ఫోటో చూసినప్పుడు మనకు వెయ్యిరెట్ల సంతృప్తి నిస్తుందని అన్నారు. మనకు వృత్తితో నిబద్ధత ఉండాలని, చెడు సంఘటనల ఫోటోలనే కాక మంచ సంఘటనలను ప్రదర్శించాలని సూచించారు. మీరు మొన్న జరిగిన ర్యాలీలో 750 మీటర్లు జాతీయ జెండాను మీరు తీసిన ఫోటోను ముఖ్యకార్యదర్శి గ్రేట్ పిక్షర్ అని కొనియాడారని తెలిపారు. అనంతరం ఫోటోగ్రఫర్ మురళిని జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ రాజర్షిషా శాలువాతో సన్మానించి, మొమెంటోను అందజేశారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ రమణకుమార్ మురళికి మొమెంటును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ కోడాక్ కెమెరా నుండి నేడు వచ్చిన డ్రోన్ టెక్నాలజీ వరకు జరిగిన సాంకేతిక అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మిరవి, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఆర్‌డిఓ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌ను సన్మానించిన జిల్లా ఎస్పీ

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డిలో పోలీసు శాఖ ఫొటోగ్రాఫర్ చిరంజీవిని జిల్లా ఎస్‌పి రమణకుమార్ సత్కరించారు. శుక్రవారం సంగారెడ్డిలోని ఎస్పీ కార్యాలయంలో చిరంజీవిని సన్మానించిన ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పోలీసు శాఖకు ఫోటోగ్రఫీలో తనదైన ప్రతిభ కనబరుస్తూ ఫోటోలు అందిస్తున్న చిరంజీవి సేవలు అమోఘమన్నారు. పోలీసు శాఖ నిర్వహించే కార్యక్రమాల్లో చిరంజీవి ఫోటోగ్రఫీ తప్పక ఉంటుందని కొనియాడారు. కార్యక్రమంలో పోలీసు అధ్యక్షులు దుర్గారెడ్డి ఉన్నారు.

సిద్దిపేట జిల్లాలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

సిద్దిపేట రూరల్/కొమురవెల్లి/బెజ్జంకి, ఆగస్టు 19, ప్రభాతవార్త :

జిల్లాలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా పిల్లలు శ్రీ కృష్ణుడు, గోపికల వేషాధారణతో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. మహిళలు మంగళ హారతులతో శ్రీ కృష్ణునికి ఘనంగా పూజలు నిర్వహించారు.

సిద్దిపేటలో...

శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని స్థానిక లాల్ కమాన్ అవరణలోని శ్రీ సుందర సత్సంగం భవనంలో శ్రీ కృష్ణుని విశేషాలంకరణ, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు, చిన్నారులచే భజన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, చిన్నారులు మంగళ హారతులతో శ్రీకృష్ణునికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బచ్చు రమేష్, సామలేటి విజయ, అయిత కేధార్ నాథ్, అమిరిశెట్టి బాలరాజు, గంగారాం, తిరుపతి, సత్యం, చీకోటి జగదీష్, బచ్చు సంతోష్, మల్లికార్జున్, కృష్ణమూర్తి, అప్పయ్యగారి వెంకట్ పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయం అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఒగ్గు పూజారులతో గొల్లభామలో కృష్ణుని అవతారాలు నిర్వహించి స్వామి వారి చరిత్రను తెలిపి అనంతరం ఉట్టి కొట్టే ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు.

అనంతరం గంగరేగు చెట్టు వద్ద పసుపు, కుంకుమ, బియ్యం, పిండి తంగేడు పొడి తదితర రంగు లతో పంచరంగుల పెద్ద పట్నం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద పట్నం తర్వాత స్వామివారి మట్టికుండలతో భోనం సమర్పించి శివసత్తులతో పెద్ద పట్నం తొక్కారు. కార్యక్రమంలో ఈవో బాలాజీ, ఏఈఓ వైరాగ్యం అంజయ్య, అర్చకులు మహదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్ నీ శేఖర్, అలయ అర్చకులు, ఒగ్గు పూజారులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బెజ్జంకిలో...

శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండలంలోని అయా గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కృష్ణష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముత్తన్నపేట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకులతో పాటు భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా విద్యార్థులరు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కనగండ్ల రాజేశం, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ శ్రీనివాస్, వనిత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్ మండలంలో...

రాయపోల్, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు పలువురి ఇళ్లల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణతో అలరించారు. మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణలతో నృత్యాలు చేస్తూ అలరించారు

కేరళ స్కూల్‌లో...

హుస్నాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :

శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా శుక్రవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని కేరళస్కూల్, శ్రీ సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు కృష్ణుని వేష ధారణలో పాల్గొని వేడుకలను అబ్బురపరిచారు. గోపికలు, కృష్ణుని వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న హాజరై విద్యార్థులకు క్రిష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ అల్లె శైలేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

మీర్జాపూర్ పాఠశాలలో...

హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి శంకర్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో ఉట్టి కొట్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యపక బృందం వేణుగోపాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, ఆగస్టు 19 (ప్రభాతవార్త):

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో శ్రీ మురళీ కృష్ణాలయంలో శుక్రవారం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పట్టణంలో ఉదయం 5 గంటలకు నగర సంకీర్తన నిర్వహించగా 9 గంటలకు ఆలయంలో గణపతి పూజ, అభిషేకం, 56 రకాల ప్రసాదాల నివేదన తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రాత్రి భవన కార్యక్రమంతో పాటు 12 గంటలకు డోలోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం ఉదయం 9 గంటలకు స్వామి వారి రథోత్సవ ఊరేగింపుతో పాటు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎలగందుల రామచంద్రం, ఉపాధ్యక్షులు అత్తెల్లి లక్ష్మయ్య, కార్యదర్శి ఉప్పల వెంకటేశం, సభ్యులు దశరథరాములు, మెట్రాములు, కృష్ణమూర్తిశర్మ, శివకుమార్, మధుసూదన్, జైహింద్, శ్రీనివాస్, రామ చంద్రం, వెంకటేశం, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కొమురవెల్లిలో కృష్ణుని అవతారంతో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

హుస్నాబాద్‌లోని కేరళ స్కూల్లో క్రిష్ణాష్టమి వేడుకల దృశ్యం

గజ్వేల్‌లో శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహంతో సంకీర్తణ నిర్వహిస్తున్న దృశ్యం

టిఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా

-వృక్షప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి

హుస్నాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త

మాట్లాడుతున్న సురేందర్‌రెడ్డి

టిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి వృక్షప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డితో పాటు ఆయన అనుచరులు రాజీనామా చేసినట్లు వృక్షప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్ళు ,నిధులు, నియామకాలు వస్తాయని అనుకుని గత ఎనమిదేళ్లుగా టిఆర్ఎస్ పార్టీలో చురుకుగా పని చేశానని, కానీ రాష్ట్రంలో దొరల పాలనతో ప్రజలతో పాటు తానుకూడా విసిగిపోయి పార్టీకి రాజీనామా చేశామన్నారు. ఇదిలా ఉండగా కనీసం హుస్నాబాద్ నియోజకవర్గమైనా అభివృద్ధి చెందడంతో పాటు శాశ్వత సమస్యల పరిష్కారం అవుతాయనుకుంటే స్థానికేతర ఎమ్మెల్యే వల్ల ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతం అభివృద్ధి కోసమే టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఈ నెల 21వ తేదిన మునుగోడులో జరిగే బిజెపి బహిరంగ సభలో తన అనుచరులతో కలసి దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, హోంమినిస్టర్ అమిత్‌షా, భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ల సమక్షంలో బిజెపిలో చేరనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోతు భాస్కర్‌నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వనదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ

పాపన్నపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఏడుపాయవ వనదుర్గా భవాని మాతను ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. సుభాష్‌రెడ్డిని ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఇఓ సార శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్సీకి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్సీ వెంట హవేలిఘనపూర్ ఎంపిపి శేరి నారాయణరెడ్డి, పాపన్నపేట మండల మాజీ టిఆర్ఎస్ అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ జాతీయ అధ్యక్షుడు...

కాసాని జ్ఞానేశ్వర్ పాటల సీడీ ఆవిష్కరణ

నిజాంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త : ముదిరాజ్ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పాటల సిడిని ఆవిష్కరించారు. శుక్రవారం అమీర్‌పేటలోని స్వగృహంలో జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ ఆద్వర్యంలో కాసాని జ్ఞానేశ్వర్‌కు పుట్టినరోజు కానుకగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కళాకారుడు వల్లపు స్వామి పాటను స్వయంగా పాడి వినిపించి సిడిని ఆవిష్కరించామన్నారు. ఈ పాటకు పూర్తి సహకారం అందించిన పంజా విజయ్ కుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పాట పాడి వినిపించిన కళాకారుడు వల్లపు స్వామిని కాసాని జ్ఞానేశ్వర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మ నాగరాజు, రంజిత్, సురేష్ పాల్గొన్నారు.

సీడీని విడుదల చేస్తున్న జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్

బిజెపి నుంచి మంత్రి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

బిజెపి నేతలవి తలా తోక లేని మాటలు

మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

బిజెపి నేతలవి తలా తోక లేని మాటలని.. రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణానికి చెందిన బిజెపి నాయకులు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అనుచరులతో హైదారాబాద్‌లోని మంత్రి హరీష్‌రావు స్వగృహంలో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బిజెపికి రాజీనామా చేసి టిఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేక..పూటకో మాట మారుస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలవి మాటలు మాత్రమేనని టిఆర్ఎస్ పార్టీ చేతల ప్రభుత్వమన్నారు. సిఎం కెసిఆర్ పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలుస్తున్నారని..అభివృద్ధిలో దేశానికే అదర్శంగా నిలుస్తున్నామన్నారు. టిఆర్ఎస్ సర్కారు చేపడుతున్న అభివృద్ధి పనులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై వివిధ పార్టీల నుంచి టిఆర్ఎస్‌లో చేరడానికి ఉత్సహంతో ముందుకు వస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కారు తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు. బిజెపి నాయకులు అబద్దాలకు అంబాసిడర్లని అరోపించారు. సిద్దిపేట అభివృద్ధిలో దేశానికే అదర్శంగా నిలుస్తుందని అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాముల కావాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

తీపి జ్ఞాపకాలను కలకాలం గుర్తుంచేవి ఫొటోలే

మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు

సిద్దిపేట అర్బన్, అగస్టు 19, ప్రభాతవార్త:

మన జ్ఞాపకాలను చిరకాలం గుర్తించుకునే విధంగా ఫోటోలు మధురానుభూతులను మిగిలిస్తాయని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు అన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు చొరవతో సిద్దిపేట పట్టణ శివారులో రూ.25 లక్షలతో నిర్మించ తలపెట్టిన జిల్లా ఫోటో గ్రాఫర్ సంక్షేమ భవన నిర్మాణానికి శుక్రవారం అమె శంఖుస్థాపన చేశారు. అనంతరం అమె మాట్లాడుతూ గతంలో ఫోటోగ్రాఫర్ల వద్ద తీయించుకున్న ఫోటోలు పదిలంగా భద్రపరుచుకునే వారమని..నేడు ప్రతి ఒక్కరూ సెల్‌ఫోన్‌లో తమ చిత్రాలను బంధించి భ ద్రపరుచుకునే విధంగా సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందిందని తెలిపారు. తీపి జ్ఞాపకాలను కలకాలం తమ వారికి గుర్తుండేవి కేవలం ఫోటోలేనని తెలిపారు. సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి మంత్రి తన్నీరు హరీష్‌రావు ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. సిద్దిపేట ఇప్పటికే పలు రంగాల్లో దేశానికే అదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండం కవితసంపత్‌రెడ్డి, ప్రవీణ్, సాయికుమార్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం స ంపత్‌రెడ్డి, తన్నీరు శ్రీనివాస్, ఎద్దు యాదగిరి, మోయిజ్‌ఖాన్, నర్సింలు, ఫోటో గ్రాఫర్ల సంఘం సభ్యులు దండె ప్రభుదాస్, శేఖర్‌గౌడ్, పురుషోత్తం, బాబా ఫరిద్, అరగొండ గణేష్, పాశిక ంటి మురళిమోహన్, శ్రీనివాస్, వెంకన్న, వడ్డెపల్లి సూర్యనారాయణ, వివిధ మండలలాకు చెందిన ఫోటో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఫొటోగ్రాఫర్ సంక్షేమ భవనానికి శంఖుస్థాపన చేస్తున్న మంజుల



మంత్రి హరీశ్‌రావుతో వర్గల్ మండల ప్రజాప్రతినిధులు

గ్రామాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ కృషి

వర్గల్, ఆగస్టు 19 (ప్రభాతవార్త): గ్రామాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని ఎంపిపి లతరమేష్‌గౌడ్, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు జాలిగామ వెంకటేశ్‌గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేవగనిక నాగరాజు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఎంపిటిసిలకు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మంత్రి తన్నీరు హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ విడుదలైన నిధులతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో ఎంపిటిసిలు, కో-ఆప్షన్ మెంబర్ ఫారూఖ్, ఎంపిటిసిలు జయమ్మభీంరెడ్డి, జనార్థన్, స్వామి ఉన్నారు.

గ్రామ దేవతలకు బోనాలు

జగదేవ్‌పూర్, ఆగస్టు 19 (ప్రభాతవార్త): మండల పరిధిలోని తీగుల ్నర్సాపూర్‌లో సర్పంచ్ గర్నెపల్లి రజితరమేష్ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాల కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు అందరినీ అలరించాయి. డప్పుచప్పుళ్ళ మధ్య బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్ళి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజితరమేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ బోనాల పండుగ నిర్వహించామని అన్నారు.

నష్టపోయిన పంటల సేకరణలో అధికారుల నిర్లక్ష్యం

చిన్నశంకరంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వారికి నష్ట పరిహారం అందించకుండానే స్థానిక అధికారులు నష్టపోయిన పంటల వివరాలు సేకరించకుండానే ప్రతిపాదనలు పంపించారని చిన్నశంకరంపేట మండల ఎంపీటీసీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఆవుల బాగ్యలక్ష్మీరెడ్డి అధ్యక్షతన, ఎంపీడీవో గణేష్ రెడ్డి నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ సత్యనారయణగౌడ్ ఎంపీటీసీ సభ్యులు శివ, ప్రసాద్‌గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈవిషయంపై అధికారులు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చేప్పాలని, లేదా వ్యవసాయ పొలాలు తిరిగి పంటనష్టాలను ఎంపీపీ బాగ్యలక్ష్మీరెడ్డి సూచించారు. దీంతో వ్యవసయాధికారి లక్ష్మణ్, ప్రవీణ్ మాట్లాడుతూ... వివరాలు తిరిగి సేకరిస్తామని తెలిపారు. ఓటరు కార్డుతో ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవాల్సిన అవసరం అనివార్యమని తహసీల్దార్ రాజేశ్వర్‌రావు తెలిపారు. ఈ విషయంపై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పాత ఆధార్ కార్డులో ఉన్న నంబర్, ప్రస్తుతం ఉన్న ఆధార్ కార్డుపై ఉన్న నంబర్ వ్రాసి సంబదిత ఓటరు యొక్క ఫోన్ నంబరు జత చేయాలని ఆయన సూచించారు. మెడికల్ ఆఫీసర్ శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశాల ప్రకారం వైద్య శాలలు నడుపుతున్నామని తెలిపారు.

సర్వసభ్య సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేసిన సభ్యులు

మాట్లాడుతున్న ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి

ప్రభుత్వ పాఠశాలలు కోన్నింటికి మధ్యాహ్నా భోజన సౌకర్యాన్ని అక్షయ పాత్ర సంస్థకు ఇచ్చిందని, మరి కొన్నింటికి ప్రజలు నిర్వహిస్తున్నారని, మండల విద్యాదికారి యాదగిరి తెలిపారు. 90 శాతం పాఠ్య పుస్తకాలను సరఫరా చేశామన్నారు. కుకింగ్, హెల్పర్‌లకు, 2021 డిసెంబర్ నుండి వేతనాలు అందలేదని తెలిపారు. యుపిఎస్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మూలన పడి ఉన్న కంప్యూటర్‌లను విద్యార్థులకు శిక్షణ ఇప్పించాలని ఎంపీటీసీలు ప్రసాద్‌గౌడ్, శివకుమార్‌లు కోరారు.

27 వైకుంఠ దామాలుండగా వాటన్నింటికి మీషన్ భగీరథ పథకం ద్వారా కనెక్షన్ ఇచ్చామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయినిఖిలా తెలిపారు. మండలంలో బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు కోసం నాలుగు గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని ఈజీఎస్ ఏపీవో వెంకటసాయి గౌడ్ తెలిపారు.

రామాయంపేటలో మొక్కలు నాటుతున్న విహెచ్‌పి నేతలు

ఘనంగా విహెచ్‌పి స్థాపనా దివస్

రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 19, ప్రభాతవార్త : శ్రీకృష్ణ జన్మాష్టమి, విశ్వహిందూ పరిషత్ స్థాపనా దివస్ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ మాట్లాడుతూ అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి, జ్ఞానమనే జ్యోతిని వెలిగించడానికి శ్రావణ బహుళ అష్టమినాడు అర్ధరాత్రి ఆవిర్భవించిన గొప్ప అవతారమే శ్రీకృష్ణ అవతారమన్నారు. అలాగే 1964 శ్రావణ బహుళ అష్టమి శ్రీకృష్ణాష్టమి రోజున విశ్వహిందూ పరిషత్ స్థాపించబడిందని తెలపారు. అప్పటి నుండి నేటి వరకు విహెచ్‌పి ఎన్నో ధర్మ కార్యక్రమాలు నిర్వహించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విహెచ్‌పి విభాగ్ సంఘటనా కార్యదర్శి పుట్టి మల్లేశం, జిల్లా కోశాధికారి ఎర్రం ముత్యాలు, బజరంగ్‌దళ్ కార్యకర్తలు మాణిక్, ఫణీంద్ర, భాను, శ్యామ్, రోహిత్, నితిన్, సురేష్ పాల్గొన్నారు.

విజన్ ఓల్డేజ్ హోంకు సహకారం అందిస్తా : ఎమ్మెల్యే

నర్సాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: నర్సాపూర్‌లోని విజనన ఓల్డేజ్ హోం నిర్వహణకు సహకరిస్తానని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వజ్రోత్సవాల్లో భాగంగా వోల్డేజహోంను సందర్శించి పండ్లను పంపిణీ చేవారు. ఈ సందర్భంగా విజన్ ఓల్డేజ్‌హోం ప్రతినిధి అపర్ణ ఓల్డేజ్ హోం నిర్వహణకు స్థలం కావాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అధికారులతో మాట్లాడి 10 గుంటల స్థలం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మున్సిపల్ కమిషనర్ చాముండేశ్వరి, వైస్ చైర్మన్ నహిమొద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ హబీబ్‌ఖాన్, కౌన్సిలర్లు అశోక్‌గౌడ్, బుచ్చేష్‌యాదవ్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి, నాయకులు గొర్రె వెంకట్‌రెడ్డి, నాగేశ్, కృపాచారి, ఆంనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు సేవలు చేయడం అభినందనీయం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: వృద్ధాశమంలో ఉన్న వృద్ధులకు సేవలు చేయడం అబినందనీయమని ఎమ్మెల్యే సిహెచ్.మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. వజ్రోత్సవాలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సాపూర్‌లోని డంగోరియా చారిటబుల్ ట్రస్ట్‌లోని వృద్ధాశమంలోని వృద్ధులకు వారు పండ్లు బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, సిడిపిఓ హేమాభార్గవి, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ హబీబ్‌ఖాన్, కౌన్సిలర్, అశోక్‌గౌడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకట నర్సింగరావు, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు బిక్షపతి, నాయకులు గొర్రె వెంకట్‌రెడ్డినాగేశ్, కృపాచారి, ఆంనేయులుగౌడన తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ జూనియర్ కళాశాలలో రంగవల్లుల పోటీలు

నర్సాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వజ్రోత్సవాలను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు రంగవళ్లుల పోటీలను నిర్వహించారు. ఈ రంగవళ్ళుల పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ మేరకు ఈ కళాశాలలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో విధ్యార్థినులు కె.చిట్టి, కె.రజిత, కె.సంగీత,సాథిక, దివ్య లు తదితరులు పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్ బహిరంగసభకు కార్యకర్తలు తరలిరావాలి

నర్సాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: నేడు(శనివారం) మునుగోలులో ముఖ్యమంత్రి కెసిఆరన నిర్వహిస్తున్న బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరిలిరావాలని ఎమ్మెల్యేచిలుముల మదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులు తమ సొంత వాహనాల్లో స్వచ్ఛందంగా రావాలన్నారు. సుమారు 200 వాహనాల్లో కార్యకర్తలు నాయకులు తరిలి విచ్చ ఈ బమిరంగ సబను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ,మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ హబీబ్‌ఖాన్,టిఆర్‌ఎస్‌నాయకులు కౌన్సిలర్, అశోక్‌గౌడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు బిక్షపతి, నాయకులు గొర్రె వెంకట్‌రెడ్డి, నాగేశ్, కృపాచారి, ఆంనేయులుగౌడ్, రవిందర్‌గౌడ్, సత్యంగౌడ్, వెంకట్, సూరారం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

చిన్నశంకరంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని చిన్నశంకరంపేటలో మండల ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడు కుమ్మరి మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ చౌరస్తా వద్ద కెమెరా సృష్టికర్త దాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ మధురమైన జ్ఞాపకాలను గుర్తుచేసేది ఒక్క ఫోటో మాత్రమె అని అన్నారు. అనంతరం పట్టణంలోని పిహెచ్‌సిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫి యూనియన్ ఉపాధ్యక్షులు మల్లేష్, ఆంజనేయులు, సురెందర్, శ్రీనివాస్, నర్సింలు, ఉదయ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆధార్‌కు ఓటరు నెంబరు జత తప్పనిసరి

చిన్నశంకరంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క ఓటరు ఆధార్‌కు ఓటర్ నంబరును అనుసంధానం చేయాలని ఆర్డివో సాయిరాం సూచించారు. శుక్రవారం చిన్నశంకరంపేట పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి, కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. దరణిలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. దరణిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటరు ఫామ్6బిని మండల రెవెన్యూ సిబ్బందికి కాని, పంచాయతీ కార్యదర్శికి కాని సమర్పించాలని తెలిపారు. ఓటు హక్కుకు అర్హులైన వారికి కూడ నూతన ఓటరు కార్డులను జారీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం

చిన్నశంకరంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీసాయి లక్ష్మీ ఆసుపత్రిలో శుక్రవారం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయగా పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. సుమారు వంద మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరం అయిన మందులను ఉచితంగా అందించారు. పట్టణంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు అర్ధరాత్రి ఆసుపత్రికి వెళ్లాలంటే మెదక్‌కు గాని, చెగుంటకు వెళ్లాల్సి వస్తుంది. ప్రజల సౌకర్యార్థం చిన్నశంకరంపేట పట్టణంలో 24 గంటల పాటు శ్రీ సాయి లక్ష్మీ ఆసుపత్రి 24 గంటలు అందుబాటులో ఉంటుందని, డాక్టర్ ప్రశాంత్‌లు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రసూతి వైద్యురాలు పద్మ ప్రతి ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

రోగులకు, పిల్లలకు పండ్లు పంపిణీ

రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 19, ప్రభాతవార్త : స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వివేకానంద ఆవాస విద్యాలయంలో విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జితేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల 22 వరకు వజ్రోత్సవ వేడుకలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుకేశ్ని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వరూపరాణి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, దేమె యాదగిరి, చిలుక గంగాధర్, ఐసిడిఎస్ జయంతి, శ్రీలక్ష్మి, ఆవాస విద్యాలయం నిర్వాహకులు లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్, నాయకులు దేవుని రాజు, చింతల యాదగిరి, మల్యాల కిషన్, హెల్త్ ఆఫీసర్‌లు, ఐసిడిఎస్ ఆధికారులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో కృష్ణాష్టమివేడుకల్లోపాల్గొన్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



చిన్నశంకరంపేట శ్రీకృష్ణా దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆర్డివో

చిన్నశంకరంపేట అంగన్‌వాడీ కేంద్రంలో గోపిక వేషధారణలో పిల్లలు

రామాయంపేటలో శ్రీకృష్ణ, గోపికల వేషాధారణలతో చిన్నారులు

నాగసానిపల్లిలో మురళీక్రిష్ణ దేవాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

నర్సాపూర్‌లో గోపికా కృష్ణల వేషధారణ వేసిన చిన్నారులు

గ్రామ గ్రామాన ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పెద్దశంకరంపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త: శ్రీ క్రిష్ణ జన్మాష్టమిని శుక్రవారం పెద్దశంకరంపేటలోని ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేస్తూ సంస్కార్ విద్యాలయం, శిశు మందిర్ పాఠశాలల విద్యార్థులు శ్రీ క్రిష్ణ జన్మాష్టమని వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. చిన్నరులు చిన్ని కృష్ణుడి, గోపికల వేషాధారణలతో ఉట్టి కొట్టించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారి శ్రీకృష్ణునితో పండ్లు, తులసీ దళాలతో తూకం వేసి తులాభారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, రాజేశ్వర్, దశరథ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీతారామారావు, వీరప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంజీరా విద్యాలయంలో...

రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 19,ప్రభాతవార్త: శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరించుకొని రామాయంపేట పట్టణంలో వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మంజీరా విద్యాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు చిన్ని కృష్ణులు, గోపికలుగా వేషధారణలు వేసి వారితో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గోపికల వేషధారణలతో ముస్తాబైన చిన్నారులు ఎంతో ముచ్చటగా నృత్యాలు చేసిన తీరు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుట్టి సురేష్, కృష్ణప్రియ, శిరీష, అమూల్య, రమేష్‌లు పాల్గొన్నారు.

రామాయంపేట గీతాభవన్‌లో...

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని రామాయంపేట గీతాభవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 6.30 గంటలకు నగర సంకీర్తనతో ప్రారంభమైన వేడుకలు మధ్యాహ్నం వరకు కొనసాగాయి. శ్రీకృష్ణుణి చిత్రపటముతో గీతా పారాయణము చేస్తూ పట్టణ పురవీదుల గుండా నగర సంకీర్తన చేసిన అనంతరం గీతాభవన్‌లో సామూహికంగా 18 అధ్యాయాలు గీతా పారాయణము చేశారు. అనంతరం పూజారి బల్ల రాజయ్య ప్రవచనములు పూర్తయిన తర్వాత స్వామి వారి భక్తిగీతాలతో అఖండ భజన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో గీతాభవన్ భక్తులు కూర అంజయ్య, తొడుపునూరి చంద్రమౌళి, పల్లెర్ల రామలింగం, తోట విఠల్, ఎ. జనార్ధన్, మేర నర్సింలు, రామారపు ముత్యాలు సగర, గబ్బుల వెంకటేశం, క్రిష్ణ హరి, తోట యాదగిరి, నాతి యాదగిరిగౌడ్, మోతుకు లింబాద్రి, నక్క నరేందర్, కైరంకొండ పెంటయ్య, గుండు సత్యనారాయణ, కె.విఠల్, వై.చంద్రమౌళి, ఎర్రం వెంకటేశం, పెద్దఎత్తున మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

పాపన్నపేట మండలంలో...

పాపన్నపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త: శ్రీకృష్ణజన్మాష్టమి పర్వదినాన్ని పురష్కరించుకుని శుక్రవారం మండలంలోని ఆయాగ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని నాగసాన్‌పల్లిలలోని మురళీకృష్ణ దేవాలయంలో అభిషేక, కుంకుమార్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం నుంచి పురవీధుల గుండా ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించి భజనలు చేస్తూ పాటలు పాడుతూ ఊరేగింపు నిర్వహించారు. మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని నార్సింగి తదితర గ్రామాల్లోని పాఠశాలలో సంబరాలు చేసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ఉట్టికొట్టే కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆయా కార్యక్రమాల్లో నాగసాన్ పల్లి సర్పంచ్ సంజీవరెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శ నర్సింలు, శ్రీకృష్ణ భక్త బృందం సభ్యులు మహేందర్, సాయిబాబా, శ్రీనివాస్, నర్సింలు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజాగౌడ్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో...

చిన్నశంకరంపేట,ఆగస్టు 19, ప్రభాతవార్త: శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకోని చిన్నశంకరంపేటలో ఉన్న శ్రీకృష్ణుని దేవాలయంలో శుక్రవారం యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులు గోపిక,కృష్ణ వేషదారణలో ఆకట్టుకున్నారు. అలాగే ఆర్డివో సాయిరాం, తహసీల్దార్ రాజేశ్వర్‌రావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచి రాజిరెడ్డి, మాజీ సర్పంచి కుమార్ గౌడ్, హెమ దుర్గపతి, రాద కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: మండలంలో శుక్రవారం కృష్ణాష్టమీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈమేరకు తల్లిదండ్రులు వారి పిల్లలను గోపికా కృష్ణల వేశాధారణవేసి ఆనందించారు.నర్సాపూర్ పట్టణంలోని డాన్‌బాస్కో స్కూల్‌లో కృష్ణాష్టమీ సందర్భంగా చిన్నారులు గోపికా కృష్ణల వేశాధారణ చేసి నృత్యాలు చేయించడం జరిగింది.ఈ నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి అంతేగాక చిన్నారులు ఉట్టి కొట్టడం వంటి ఆటలు ఆడుతూపాటలు పాడుతూ కృషానష్టమీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మేఘన ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికార దిశగా పోరాడాలి

చేర్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికార దిశగా పోరాటాలు నిర్వహించాలని బీసి సంక్షేమ సమితి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీ అంబటి అంజయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాలు రాజ్యాధికార దిశగా అడుగులు వేసి, ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. అగ్రకులాలు రాజకీయంగా బలహీన వర్గాలను అణిచివేస్తున్నారని , చట్టసభల్లో రిజర్వేషన్లు జనాభా ప్రాతిపధికన కేటాయించి బీసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సమితి పట్టణ అధ్యక్షుడు తౌట రమేష్, ఎండీ.జహూరోద్ధీన్, బండి రాజుగౌడ్, ఆడేపు రాజు, బండి మధుగౌడ్, అంబటి శ్రీను, అన్నపురం రమేష్, గీసా యాదగిరి, రవి, దినేష్‌గౌడ్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త : పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా 6,7 వార్డుల్లో వ్యక్తిగత శుభ్రత తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. అనంతరం వార్డుల్లో తిరిగి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ ఫౌడర్‌తో పాటు దోమల నివారణ మందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు పున్న లావణ్యసది, చిత్తారి పద్మరవి, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొనా న్నరు.

రోగులకు పండ్ల పంపిణీ...

వజ్రోత్సవంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో పాటు అనాధలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొంకటి నళిని రవి, కోమటి స్వర్ణలత, గోవింద రవి, వాల సుప్రజ నవీన్‌రావు, బొజ్జ హరీష్, వల్లపు రాజు, మ్యాదరబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, నాయకులు బొల్లి శ్రీనివాస్, బోజు రవీందర్, గోనెల మధుకర్, విజయ్ భాస్కర్, చిరంజివి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో కస్తూరి సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు ఏఐఎస్ఎఫ్‌తోనే పరిష్కారం

హుస్నాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త : విద్యారంగ సమస్యలు ఏఐఎస్ఎఫ్ ద్వారానే సాధ్యమని జిల్లా సహాయ కార్యదర్శి గడిపె సుజిత్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులకు సభ్యత్వాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అభిలాష్, అఖిలేష్, శివకుమార్,సంతోష్, ప్రవళిక పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

హుస్నాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త

హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా శుక్రవారం రోజున గోమాత బృధం ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామాలతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు కొత్తపల్లి అశోక్,హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,బర్ఘున బృధం సభ్యులు కవిత,స్రవంతి,పుష్పలత,మమత,పద్మ,జ్యోతితో పాటు ఆలయ అర్చకులు పవన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ కిట్స్ పంపిణీ

గజ్వేల్, ఆగస్టు 19 (ప్రభాతవార్త): లయన్స్‌క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ అధ్యక్షుడు డాక్టర్ మెరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజ్ఞాపూర్‌లోని వైకుంఠం ఆసుపత్రి వద్ద ఉచిత డయాబెటిక్ కిట్స్ పంపిణీ మరియు బిపి చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ లయన్స్‌క్లబ్ 320డి డిస్ట్రిక్ సెక్రటరీ త్రిపురనేని పద్మావతి, తుమ్మల విజయ లక్ష్మిలు హాజరై డయాబెటిక్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా త్రిపురనేని పద్మావతి మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అని ప్రజలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంపు ఏర్పాటు చేసి వ్యాధి లక్షణాలు తెలుసుకొని వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. డయాబెటిక్ వచ్చిన వారు ఆహారపు అలవాట్లను మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ రామ్‌ఫనిధర్‌రావు, లయన్ పరమేశ్వర్ చారి, లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ మాజీ అధ్యక్షుడు గుడాల రాధాకృష్ణ, రమేష్, నేతి శ్రీనివాస్, వేణు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ

గజ్వేల్, ఆగస్టు 19 (ప్రభాతవార్త): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, స్వీట్స్ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మున్సిపల్‌లో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగివుండాలని, ఇలాంటి కార్యక్రమంలో మేము సైతం అంటూ లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ అధ్యక్షుడు డాక్టర్ మెరుగు శ్రీనివాస్ సహకారం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ విద్యాధర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయికిరణ్, వైస్ చైర్మన్ జకియొద్దీన్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ఆదర్శం

-గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, ఆగస్టు 19 (ప్రభాతవార్త): సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన బోయిని పోచయ్యకు మంజూరైన రూ.60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సిఎం సహాయనిధి నుండి అందే సహాయం ఆదుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు. నేటికి సిఎంఆర్‌ఎఫ్ ద్వారా గజ్వేల్ నియోజకవర్గంలో వందల మంది నిరుపేదలకు అందించామన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబందు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, పిఎసి

తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నేతలు

బిసి బాలుర హాస్టల్ తరలింపును విరమించుకోవాలి

టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూర్, అగస్టు 19, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బిసి బాలుర హాస్టల్ తరలింపును వెంటనే విరమించుకోవాలని టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భార్గవ్ సాయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంగునూర్ చుట్టు పక్కన గల 26 గ్రామాల బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు గత 40 ఏళ్లుగా ఎంతోమంది వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం బిసి వసతి గృహాన్ని చడి చప్పుడు కాకుండా ఇక్కడి నుంచి సిద్దిపేట వసతి గృహంలో విలీనం చేయడం సరికాదన్నారు. నంగునూర్ మండలానికి అనాటి నుంచి నేటీ వరకు సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు వ్యతిరేకంగా పని చేస్తున్నారని తెలిపారు. బిసి వసతి గృహాన్ని తరలించడం తక్షణమే మానుకోవాలని లేని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కమలాకర్, అనరాజు నాగరాజు, రాజు, బంగారు నర్సింలు, శివప్రసాద్ గౌడ్, సమ్మయ్య, కుమార్, రాజిరెడ్డి, అరవిందరెడ్డి, మహేష్, శ్రీనివాస్, పర్శరాములు, నవీన్, సంపత్, పోశయ్య, రాజు, నరేష్ పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం

భారత్ నగర్ ముదిరాజ్ నూతన కార్యవర్గ దృశ్యం

సిద్దిపేట రూరల్, అగస్టు 19, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని భారత్ నగర్‌కు చెందిన ముదిరాజ్ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షులుగా మిద్దె రవి, అధ్యక్షులుగా రాజబోయిన రాజు ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా మంతూరిశేఖర్ ముదిరాజ్, తొడెంగుల నాగరాజు ముదిరాజ్, ప్రధానకార్యదర్శిగా బండి కిరణ్ ముదిరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కోశాధికారిగా రాజబోయిన చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శిగా చామంతుల చంద్రం, ప్రచార కార్యదర్శిగా పిల్లి శ్రీనివాస్, నీల మధులను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా జీకురు అజయ్, కోడూరు రవి, రాజబోయిన నవీన్, పుల్లూరు రాములులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటిని సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాజబోయిన రాజు ముదిరాజ్ మాట్లాడుతూ సంఘం పటిష్టతతో పాటు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

తంగళ్లపల్లిలో ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

కోహెడ, అగస్టు 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం వజ్రోత్సవాలలో భాగంగా గ్రామ పంచాయతీ అధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీలకు గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పోటపోటీగా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళలకు స్వాతంత్ర పోరాట యోధుల చరిత్రను వివరించడానికి ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన ఎర్రవెల్లి మానష, ఎర్రవెల్లి లహరి, కత్తి రేఖ, బత్తిని సాయిప్రియలకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వరూపదాసు, కార్యదర్శి రమేష్, అంగన్‌వాడీ టీచర్లు దమయంతి, స్వరూప, యాదమ్మ రాణి, అశ కార్యకర్తలు మమత, లక్ష్మీ, స్వప్న, సీఎలు మమత, రేఖ పాల్గొన్నారు.

టగ్ ఆఫ్ వార్ విజేతలకు సన్మానం

విజేతలను సన్మానిస్తున్న ఎస్ఐ తిరుపతి

బెజ్జంకి, అగస్టు 19, ప్రభాతవార్త : వజ్రోత్సవాల్లో భాగంగా సిద్దిపేటలో నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ పోటీల్లో మండలానికి చెందిన క్రీడాకారులు పాల్గొని మొదటి బహుమతి సాధించిన సందర్భంగా విజేతలకు శుక్రవారం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ అవుల తిరుపతి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎస్ఐ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి దోహపడుతాయన్నారు. యువకులు, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని చూపాలన్నారు.

ఒక ఫొటో ఎన్నో జ్ఞాపకాలు గుర్తు చేస్తుంది

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

సిద్దిపేట అర్బన్, అగస్టు 19, ప్రభాతవార్త : ఒక ఫొటో ఎన్నో జ్ఞాపకాలను గుర్తు చేస్తుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్ (అత్తు) అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో జర్నలిస్టులను శాలువాలతో సత్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ తీవ్రతను తమ ఫోటోల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఫోటోజర్నలిస్టులకు దక్కుతుందన్నారు. కార్యక్రమం లో నాయకులు గ్యాదరి మధు, ఫయాజ్, అజ్జుయాదవ్, హాసునుద్దీన్ పాల్గొన్నారు.

బెజ్జంకిలో...

ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల ఫోటో గ్రాఫ్ యూనియన్ అధ్యక్షులు బండిపెల్లి నరేష్ అధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లాయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో మండల ఫోటో గ్రాఫర్స్ యూనియన్ సభ్యులు చెప్యాల రాజు, గంగాధర శ్రీనివాస్, జక్కం రవీందర్, గంధం అంజనేయులు, ఎడ్ల నరేష్, మోగిలి రమేష్, ఉప్పునీటి రాజుకుమార్, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

వర్గల్, అగస్టు 19 (ప్రభాతవార్త): విద్యార్థులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, సర్పంచ్ తూంకుంట గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గల్‌లోని బిసి హాస్టల్‌లోని 82 మంది విద్యార్థులకు నోటుపుస్తకాలు, ప్లేట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి హాస్టల్ వార్డెన్, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం

కొండపాక, అగస్టు 19, ప్రభాతవార్త: సీఎం సహాయనిధి నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందని ఎంపీటీసీల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లిలో తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాదుపల్లి మల్లేశంకు రూ॥ 40 వేల, ముద్దాపూర్‌కు చెందిన శ్రీనివాస్‌కు రూ॥ 17 వేల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకున్న నిరుపేదలను అదుకోవడానికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఖరీదై వైద్యం చేయించుకున్న వారిని అప్పులపాలు కాకుండా అదుకుంటుందన్నారు. సీఎం సహాయనిధి నుండి సహాయం అందిస్తు నిరుపేదలను అదుకుంటున్న సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి అయన కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు

కొండపాక, అగస్టు 19, ప్రభాతవార్త : కొరివి కృష్ణస్వామి ముద్దిరాజ్ 129వ జయంతి ఉత్సవాలను ముద్దిరాజ్ సంఘాల నాయకులు శుక్రవారం కుకునూరుపల్లిలో ర్యాలీ నిర్వహించి జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దిరాజ్ సంఘం నాయకుడు సర్పంచ్ బచ్చలి మహిపాల్ మాట్లాడుతూ బహుజన నాయకుని జయంతి వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ముద్దిరాజ్‌లకు ములపురుషుని లాంటి వీరుడన్నారు. ముద్దిరాజ్‌లకు మార్గనిర్దేశం చేసిన వ్యక్తిఅని అయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఎంపిటీసీలు, ఉప సర ్పంచ్‌లు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపిటీసీ ఇండ్ల కనకయ్య, రామచంద్రపూరం సర ్పంచ్ కనకయ్య, మల్లం ఐలయ్య, మేదినిపూర్ ఉప సర్పంచ్ నాగరాజు, పిస్క సాగర్, కొంతం రాజు, రెడ్డబోయిన రవీందర్, కనకయ్య వివిధ గ్రామాల ముద్దిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ముదిరాజులు

చిన్నకోడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త: ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి ప్రత్యేకంగా మంగళ హారతులు పెద్దమ్మ తల్లికి సమర్పించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాముని ఉమేష్‌చం ద్ర, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, రైతు బంధు జిల్లా డైరెక్టర్ మేడికాయల వెంకటేశం, వైస్ ఎంపిపి కీసర పాపయ్య, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, విఠలాపూర్ సర్పంచ్ మద్దికుంట నవీన్, సంఘం నాయకులు జంగిటి శ్రీనివాస్, చెరుకు పెద్దులు, దొంతరబోయిన శ్రీనివాస్, కోరబోయిన సుధాకర్, పరుకపల్లి కనకయ్య,ప్రసాద్, సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నకోడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త: రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాల మేరకు గ్రామీణ పేద ప్రజల కోసం ఉచిత కంటి అపరేషన్లు చేయించడం జరుగుతుందని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, మంత్రి ఒఎస్‌డి బాల్‌రాజులు అన్నారు. మండల పరిధిలోని మైలారంలో శుక్రవారం మంత్రి అదేశాల మేరకు జిల్లా వైద్యాశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్ నేతృత్వంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో గ్రామ గ్రామాన ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ ప్రాంత నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరాలలో గుర్తించిన కంటి బాధితులకు ప్రభుత్వమే సొంత ఖర్చులతో అపరేషన్ చేసి ఇంటికి పంపించడం జరుగుతుందన్నారు. కంటి వైద్య శిబిరంలో 29 మందికి కంటి అపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాల్వ ఎల్లయ్య, డాక్టర్ సింధుజ, క్యాంప్ నోడల్ అధికారి జాకీర్‌హుస్సేన్, నేత్ర వైద్యులు భద్రయ్య, శ్రీనివాస్, శ్రీనాథ్, ఎంపిడిఓ శ్రీనివాస్, వైస్ ఎంపిపి కీసర పాపయ్య, హెల్త్ అసిస్టెంట్ మహేందర్, హెచ్ఈఓ పాపయ్య, ఎఎన్ఎంలు భాగ్య, దీవెన, అశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు హెల్త్‌కార్డుల పంపిణీ

పటాన్‌చెరు, ఆగస్టు 19, ప్రభాతవార్త: మున్సిపల్ ఐటీశాఖ మంత్రి కేసీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు ఆరోగ్య కార్డులు అందించిన తెరాస రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మదు ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను క్రిందిస్థాయి నుంచి వచ్చానని కష్టం అంటే ఏవిధంగా ఉంటుందో నాకు తెలుసని, అందుకు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నానని నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలో 73 మంది ఫోటోగ్రాఫర్లకు కుటుంబాలకు సొంత నిధులతో ఆరోగ్య కార్డులు చేయించి వాటి పత్రాలను ఫోటోగ్రాఫర్లకు చిట్కుల్ గ్రామంలో అందజేశారు. మున్సిపల్ ఐటీశాఖ మంత్రి కేసీఆర్ చేస్తున్న గిఫ్ట్ స్మైల్‌లో భాగంగా ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నానని ఆయన తెలిపారు. మంత్రి కేటీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని తానుకూడా ఈ కార్యక్రమాలు చేయాలనే తలంపుతో సేవ చేస్తున్నానని తెలిపారు. తల్లిదండ్రులు నన్ను చిన్నప్పుడు ఎంతో కష్టపడి పెంచారని తాను కూడా ఎన్నో కష్టాలకు ఓర్చి ఈ స్థాయికి వచ్చానని ఆయన ఒక్కసారిగా ఉద్వేగానికి లోనయ్యారు. నాలాగా మరొకరు కష్టపడకూడదు అనే తలంపుతో మీ మనిషిగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగిని మీకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంటానని తెలిపారు. దైనొందిన జీవితంలో తిరిగే ఫోటోగ్రాఫర్లకు ఆరోగ్యకార్డులు ఎంతో అవసరమని అన్నారు. దీంతో వారి కుటుంబాలు ధైర్యంగా ఉండగలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, వార్డు సభయలు దుర్గయ్య, బుజాంగమ్, మురళీ, వెంకటేశ్ రాజ్, కుమార్, ఆంజనేయులు, పటాన్‌చెరు నియోజకవర్గ ఫోటోగ్రఫీ అధ్యక్షులు కృష్ణయాదవ్, ఇస్నాపూర్ ఫోటోగ్రఫీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

అల్లాదుర్గం, ఆగస్టు 19, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని అల్లాదుర్గం మండల తెలంగాణ ఉద్యమ కారులు తాహసిల్దార్ తులసీరామ్‌కు శుక్రవారం నాడు వినతిపత్రం అందజేవారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు సంచరి బ్రహ్మం, కాల రాములు, మోహన్ రాథోడ్, మదర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చేసిన ప్రతి ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, ఎన్నో పోలీసు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన ఇప్పటికి కేసులు అలాగే ఉన్నాయని కాని తమరాతలు మారండం లేదని వారు విచారం వ్యక్తం చేశారు. కేసీఆర్ పిలుపు మేరకు మిలియన్ మార్చ్, రైలురోకో, రాస్తారోకోలు, ధర్నాలు పాల్గొని, తెలంగాణ సాధనలో తమవంతు పాత్ర పోషించామని ఆ సమయంలో తమ కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికి స్థితిగతులు అంతతామాత్రంగానే ఉన్నాయని అన్నారు. కేసీఆర్ ఉద్యమ కారులకోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి పదివేల బజ్జెట్‌లో ఉద్యమ కారులను ఆదుకోవాలని వారు కోరారు. ఇంటికో ఉద్యోగం, 20 లక్షల రూపాయల ఆర్థికసాయం, మూడువందల గజాల ఇంటిస్థలం ఉద్యమంలో పాల్గొన్న వారికి మంజూరు చేయాలని వారు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఉద్యమకారులను కేసీఆర్ మరోసారి ఉద్యోమకారుల ఆవేధనను ఆర్థం చేసుకొని న్యాయం చేయాలని వారు తాహసిల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు పట్కరి తులసీదాస్, వై మహేశ్వర్, సుధాకర్, గోపాల్, కిషోర్, మచ్చేందర్, ఆసిఫ్ తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

జహీరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం పట్టణంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడికి రకరకాల పిండివంటలు చేసి (చెప్పన్ భోగ్) నైవేద్యంగా సమర్పించారు. చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుడి వేషాదారణలతో వేసుకోవడంతో ఆ ప్రాంతం శోభాయమానగా మారిపోయింది. వేషాదారణ వేసుకున్న చిన్నారులు బుడిబుడి ఆడుగులు వేస్తూ చేసిన నృత్యాలు, పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. వేషాదారణ వేసుకున్న చిన్నారులకు ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మారంవార్ కల్పన, మాద్యం కల్పన, కోశాధికారి బెజుగం సుప్రియ, ఉపాధ్యక్షురాలువీరమణి బహుమతులు అందచేసి చిన్నారులను ప్రోత్సాహించారు.

గోపికలకు బహుమతులు అందచేస్తున్న ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్ష, కార్యదర్శుల దృశ్యం

ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఆగష్టు 19, ప్రభాతవార్త: మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసేది ఒక్క ఫోటో మాత్రమేనని మెదక్ శాసనసభ్యులు పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మెదక్ జిల్లా ఫోటో, అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మెదక్ పట్టణం ద్వారక గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కెమెరాని కనుగొన్న లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫోటోలు తీయం అద్భుతమైన కళ అని అన్నారు. సమాజ అభివృద్ధిలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రతి సన్నివేశాన్ని గుర్తుండిపోయేలా ఫోటో గ్రాఫర్లు తీసిన ఫోటోలు భావితరాలనను మధురమైన స్మృతులుగా మిగిలిపోతున్నాయన్నారు. మనం ఏ కార్యక్రమం చేపట్టిన ఫోటోగ్రాఫర్ ఉండడం ఎంతో ముఖ్యంగా మారిపోయిందన్నారు. ఫోటోగ్రాఫర్ వృత్తి అనేది ఒక గొప్ప కళ అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. సమాజంలో ఫోటోగ్రాఫర్లకు మంచి గుర్తింపు ఉందన్నారు. ఫోటోగ్రాఫర్లు తీసే ఒక్క ఫోటో ప్రభుత్వాన్నే ఆలోచింపజేస్తుందన్నారు. ప్రస్తుత పోటీని తట్టుకుని నిలబడాలంటూ నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కోరిక మేరకు త్వరలోనే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు పాత కెమెరాల ప్రదర్శన, అలాగే కొత్త కెమెరాల వినియోగం గురించి దృశ్య ప్రదర్వన ఏర్పాటు చేశారు. వజ్రోత్సవాల్లో భాగంగా రక్తదానం శిభిరం ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాల నుంచి వెల్కమ్ బోర్డు వరకు జాతీయ జెండాలతో ఆరోగ్యశాఖాధికారి డా వెంకటేశ్వర్‌రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా చంద్రశేఖర్, మున్సిపల్ కమిషన్ శ్రీహరి, డైట్ ప్రిన్సిపల్ రమేష్ బాబు, తెరాస పట్టణ అధ్యక్షులు గంగాధర్, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షలు నర్సింలు, ఫోటో వీడియోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దీవెన సభను విజయవంతం చేయాలి

టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్

జిన్నారం, ఆగస్టు 19, ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గంలో నేడు జరిగే ప్రజా దీవేన సభను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, పార్టీ నాయకలు, కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ హాజరై కార్యకర్తలకు రేపటి సభ కోసం కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నేతృత్వంలో జిన్నారం మండలం నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. మునుగోడు బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, రేపటి సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాజు, సర్పంచ్‌లు, ఆంజనేయులు, ఉప సర్పంచ్ సంజీవ, సురేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, మహేష్, జీవన్, ఇంతియాజ్, రవీందర్ సార్, కృష్ణ, సారా శ్రీనివాస్, గణేష్, వెంకటేష్, పద్మారావు, రఘు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 19, ప్రభాతవార్త: ధరలకు అనుకూలంగా హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సంగారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థినీలతో ధర్నా చేసి, నాయాబ్ తాహసిల్దార్ శ్రావణి కి వినతపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ పెరిగిన ధరలను అనుకూలంగా హాస్టల్ విద్యార్థుకలు మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజురియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, రవితేజ, హాస్టల్ విద్యార్థినీలు ఉన్నారు.

ఏకాంబరి రామలింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్‌గా గోపాల్ రెడ్డి

బషీరాబాద్,ఆగష్టు 19,ప్రభాతవార్త: శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్‌గా గోపాల్ రెడ్డిని ఆలయ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హా జరై శుభాకాంక్షలు తెలిపారు. ఏకాంబరి రామలింగేశ్వర ఆలయ కమిటీ భవనంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్ర మంలో అయాన పాల్గొన్నారు. దేవాదాయ శాఖ అధికారులు నూతన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం అనంతరం నూతన కార్యవర్గానికి శాలువా,పూలమాలతో సన్మానించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కోటి ఇరువై లక్షల రూపాయలు ప్రభుత్వానికి కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రశాంత్,ధర్మకర్త సూర్యనాయక్, మహేందర్, అనసూజ. నాయకులు ముకుందు,బిచ్చిరెడ్డి, రుక్మారెడ్డి, నారాయణరెడ్డి,రామకృష్ణ రెడ్డి,రవీందర్ రెడ్డి,శణప్ప,పికె కృష్ణయ్య, హన్మంతు,వెంకటప్ప, ట్రస్టుస భ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో కృష్ణాష్టమి

ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని మోమ్స్ ఎంజేల్స్ స్కూల్‌లో శుక్రవారం శ్రీకృషా ష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మాష్టమి సందర్భంగా చిన్నారులు గోపి క, చిన్ని కృష్ణుని వేషధారణలతో వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూ ల్ యాజమాన ్యం పాఠశాల ఆవరణలో తగిన అలంకరణ చేసి ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా జరిపారు. గోపికా, చిన్ని కృష్ణులతో పాఠశాల ఆవరణంతా సందడి నెలకొంది. దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, భారతీయ ఆచారాలు, పండుగలకు విశేషమైన ప్రాముఖ్య ఉందని నిర్వహ కులు తెలిపారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లో చిన్నారి బాహుబుషి వెన్న తింటున్న వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

యథేచ్ఛగా టెండర్లు.. తూతూ మంత్రంగా పనులు

కొత్తూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త : కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ప్రభుత్వ సొమ్ము బోగి పాలు, కాంట్రాక్టర్లు యథేచ ్చక టెండర్లు తీసుకుని తూతూ మంత్రంగా పనులు పూర్తి చేసి చేతులు దులుపుకుంటున్నారు. కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామంలో ఇటీవల నిర్మించిన బీటీ రోడ్డు పనులు నామామాత్రంగా వేసి చేతులు దులుపుకున్నారు. బీటీ రోడ్డు వేసేటప్పుడు కనీస దూరానికి వర్షం నీరు అటు ఇటు వెళ్లడానికి కనీస జాగ్రత్త తీసుకుంటారు. కానీ పెంజర్ల గ్రామంలో మాత్రం

పుల్కల్‌లో విద్యార్థులు వక్తృత పోటీల్లో ప్రసంగిస్తున్న విద్యార్థిని

పుల్కల్‌లో విద్యార్థులకు పోటీ పరీక్షలు

పుల్కల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: సంగారెడ్డి ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత, పాటల పోటీలను నిర్వహించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా దేశ భక్తి, భారతీయ స్వాతంత్ర్య ఉద్యమం సంఘనటలు, ఘట్టాలు, నచ్చిన జాతీయ నాయకులు, విప్లవ వీరుల చరిత్రపై పోటీలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు మండల స్థాయిలో పోటీపడ్డారు. పోటీల్లో పుల్కల్, ముదిమాణిక్, సింగూరు, పెద్దారెడ్డిపేట, మిన్పూర్, గొంగ్లూర్, ఇటిక్యాల, బస్వాపూర్ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గంగాకాశీనాథ్, రవికుమర్, వై.నారాయణ, శ్రీనివాస్‌చారి, మల్లేశం, గోపాల్‌రెడ్డి, బిలక్ష్మీనారాయణ వ్యవహరించినట్లు ఎంఇఓ డి.అంజయ్య పేర్కొన్నారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు 24వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. మండల, జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేయడం జరుగుతుందని లయన్స్ ఆదర్శ క్లబ్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకటేశం, జిల్లా కో-ఆర్డినేటర్ అనతరావుకుల్‌కర్ణిలు తెలిపారని ఎంఇఓ అంజయ్య ప్రకటించారు.

వడ్డి గ్రామానికి ఆర్టీసీ బస్సు... ఆనందంలో విద్యార్థులు

వడ్డికి వచ్చిన బస్సుకు స్వాతగంపలుకుతున్న గ్రామస్థులు, విద్యార్థులు

న్యాల్‌కల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: మండలంలోని వడ్డి గ్రామానికి జహీరాబాద్ డిపో నుంచి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించారు. శుక్రవారం ఉదయం గ్రామానికి బస్సు చేరుకోవడంతో గ్రామస్థులు పడిన ఆనందం అంతా ఇంత కాదు. జహీరాబాద్ నుంచి గంగ్వార్ మీదుగా శంశల్లాపూర్, వడ్డి, దప్పూర్, అత్నూర్ గ్రామాల మీదుగా న్యాల్‌కల్ గ్రామానికి చేరుకుంటుందని ఆర్టీసి బాధ్యులు వివరించారు. ఆయా గ్రామాల నుంచి న్యాల్‌కల్‌కు వెళ్లేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. నేడు బస్సు సౌకర్యం కలగడంతో న్యాల్‌కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వడ్డి గ్రామానికి బస్సు రావడంతో గ్రామస్థులు ఆర్టీసి బస్సు డ్రైవర్ బస్వరాజ్, కండక్టర్, అధికారులను గ్రామ యువకులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు ఆనంద్‌ఈశ్వర్, ఉమాకాంత్, విజయ్‌కుమార్, ధన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ అవార్డు పొందిన నాయకులకు సన్మానం

ఎంపీపీ జడ్పీటీసీలను సన్మానిస్తున్న దృశ్యం

సిర్గాపూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త: ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, వైస్‌ఎంపీపి పరగబాయ్ మాధవరావులను ఘనంగా సన్మానించారు. సిర్గాపూర్‌లోని ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల తెరాస పార్టీ అధ్యక్షులు సంజీవరావు ఆధ్వర్యంలో నాయకులకు ఎస్.ఐ. నారాయణ, జర్నలిస్టులు శ్రీనివాస్, పండరి, మౌలనకు తెరాస పార్టీ ఆధ్వర్యంలో శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, ఏపీఓ రమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు , తెరాసనాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ, పాటల పోటీలు

విద్యార్థులతో విద్యాధికారి అంజయ్య

సదాశివపేట. ఆగస్టు 19, ప్రభాతవార్త: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు సదాశివపేటలో ఉపన్యాస, వ్యాస రచన, పాటల పోటీలు నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు. ఈ పోటీలలో 17 ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. మండలస్థాయిలో ఉపన్యాసంలో మొదటి స్థానం జునేరా మహవీన్ ప్రభుత్వ నూతన పాఠశాల సదాశివపేట రెండవ స్థానంలో మహిఫూజ్‌మియా రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాల సదాశివపేట, మూడవ స్థానంలో గాయత్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొబ్బిలిగామ్, పాటల పోటీలలో మొదటి స్థానంలో రుమానా అంజూమ్ బాలికల ఉన్నత పాఠశాల సదాశివపేట. రెండవ స్థానంలో డి.సుహాన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరూర్, మూడవ స్థానంలో నవదీప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్, వ్యాసరచన పోటీలలో మొదటి స్థానంలో స్వప్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపూర్, రెండవ స్థానంలో సంధ్యారాణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సదాశివపేట, మూడవ స్థానంలో భరత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్కూర్ పాఠశాలల విద్యార్థులు గెలుపొందారని ఆయన తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు సంగారెడ్డిలోని ఆదర్శ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతి, మెమోంటోలను అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు ఒంప్రకాష్,మల్లేశం, సిఆర్‌పిలు రాజేశ్వర్, వీరమణి, కల్పన, నాగరత్నం, నాగేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్ల ప్రొసీడింగ్స్‌ను అందజేసిన ఎమ్మెల్యే

అమీన్‌పూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: వజ్రోత్సవాల్లో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వాణినగర్‌లోగల ది నెస్ట్ వృద్ధాశ్రమంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి వృద్ధులకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన 725 ఆసరా పింఛన్ల ప్రొసిడింగ్స్ ప్రతాలను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, ఎంపిపి దేవానందం, జడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ సుజాత, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో కృష్ణుడు, గొల్లబామల వేషాదారణలో చిన్నారులు

జహీరాబాద్‌లో ఉట్టిని పగలకొడుతున్న శ్రీకృష్ణ వేషాదారి

శిశుమందిర్ పాఠశాలలో...

ఆనందోత్సాహాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

న్యాల్‌కల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో, పాఠశాలల్లో వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పర్వదినాన్ని పురష్కరించుకుని చిన్నారులు శ్రీకృష్ణుడు, గొల్లబామల వేషాదారణలు వేసుకుని చూపరులను అలరించారు. న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని హద్నూర్, వడ్డి తదితర గ్రామాల్లో వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని యువతకేరింతలు వేస్తూ ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి బాల్యంపై పలువురు వక్తలు వివరించారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని చెప్పవచ్చు.

జహీరాబాద్‌లో...

జహీరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: గొల్ల కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలను జహీరాబాద్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్‌లో సంఘం ప్రముఖులు యంజి రాములు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. పట్టణంలోని జాతీయ రహదారిపై భవాని మందిరం కూడలిలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుడి ప్రతిమకు పూజా కార్యక్రమాలు నిర్వహించి రహదారి పక్కన ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గొల్ల గోపికలవేషాదారణలో అలరించారు. అందంగా ముస్తాబైన శ్రీకృష్ణుడు,గోపికలు అతిథులు జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు రమేష్‌బాబు, రాజా రమేష్, సుభాస్, పాండు, తట్టు నారాయణ, మహేష్, మల్లికార్జున్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

శిశుమందిర్ పాఠశాలలో...

నారాయణఖేడ్, ఆగస్టు 19 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ శిశుమందిర్ ఇంగ్లీష్ మిడియం పాఠశాలలో శ్రీకృష్ణా జన్మాష్టమివేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం పాఠశాలలో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమానికి కొండాపూర్ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురికి ఆకర్షించాయి. అనంతరం పాఠశాలలో పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు, దారం శంకర్‌సేట్, మధుసూదన్‌రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శాంతినికేతన్ విద్యాలయంలో...

సదాశివపేట. ఆగస్టు 19, ప్రభాతవార్త: పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ విచ్చేసి ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడారు. చిన్నతనంలోనే విద్యార్థులకు మంచి బుద్ధులు నేర్పించి మంచి ఫౌరులుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ విద్యార్థులు చక్కగా చదువుకొని దల్లిదండ్రులకు సేవ చేస్తూ మనుషుల విలువలు కాపాడుకుంటూ మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ మాలిపటేల్ ప్రభు మాట్లాడుతూ విద్యార్థులకు ఆటపాట పోటీ విధానంతో విద్యాబోధన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు అరవిందశ్రీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణేశ్ నగర్‌లో...

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని గణేశ్‌నగర్ కాలనీలోని మురళీకృష్ణ దేవాలయంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలోని మురళీకృష్ణుడికి మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో మహిళలు పాటలతో కోలాటాలు ఆడటం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయంలో సుందర సత్సంగం నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

శాంతినికేతన్ విద్యాలయంలో కృష్ణుడు, గోపికల వేషధారణలతో విద్యార్థులు

"బాగా తినండి-బాగా జీవించండి"

గీతమ్‌లో ఒకరోజు చర్చాగోష్ఠి-హాజరుకానున్న న్యూట్రిషన్ నిపుణులు

పటాన్‌చెరు, ఆగస్టు 19, ప్రభాతవార్త: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న "బాగా తినండి-బాగా జీవించండి" అనే అంశంపై ఒకరోజు చర్చాగోష్ఠి (సింపోజియం) నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నాగేష శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇండియన్ డైటైటిక్ అసోసియేషన్ (ఐడీఏ), ఇండియా అసోసియేషన్ ఫర్ పేరెంటరల్ అండ్ ఎంటరల్ న్యూట్రిషన్ (ఐఏపీఈఎన్), అసోసియేషన్ ఆఫ్ ఫుడ్ సైంటిస్ట్స్ అండ్ టెక్నాలిజిస్ట్స్ (ఏఎఫ్ ఎస్‌టీ) లతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. దేశంలో ప్రతి ఏటా సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు జాతీయ పోషకాహారం వార్తోత్సవాన్ని నిర్వహిస్తారని, అందులో భాగంగా ఈ చర్చాగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆచార్యరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం హోంసైన్స్ పూర్వ డీన్ డాక్టర్ విజయఖాదర్ ఈ కార్యక్రమంలో పాల్గొని కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు. అపోలో ఆస్పత్రి చీఫ్ డైటీషియన్ డాక్టర్ బి హరిత శ్యామ్, పోషకాహార నిపుణురాలు డాక్టర్ బి జానకి, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ టి జ్యోతిర్మయి, మరోశాస్త్రవేత్త డాక్టర్ కె అపర్ణ, జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారి శృతి ఆలేటి తదిరులు కూడా ఆయా ఎంపిక చేసిన అంశాపపై ఉపన్యాసిస్తారని ప్రిన్సిపల్ వివరించారు. ఈ సందర్భంగా గోడపత్రిక (వాల్ పోస్టర్) నిర్వహిస్తామని, ఉత్తమైన 20 వాల్ పోస్టర్లను చర్చాగోష్ఠి రోజు ప్రదర్శిస్తామని, అందులో మూడు అత్యుత్తమైన వాటికి బహుమతులు ప్రధానం చేస్తామని తెలియజేశారు. అలాగే ఆరోగ్య వంటకాలపై వన్-పాట్ రెసిపీ పోటీని కూడా వేదిక వద్ద ప్రదర్శిస్తామన్నారు. డిజిటల్ పోస్టర్లను ఆగష్టు 25వ తేదీలోగా సమర్పించాలని, ఇందులో పాల్గొనదలచిన వారు 28వ తేదీలోగా వంద రూపాయల రుసుము చెల్లించి (కిట్, మధ్యాహ్న భోజనం, తేనీరులతో కలిసి) పేర్లు నమోదు చేసుకోవాలని డాక్టర్ దత్తాత్రి సూచించారు. ఇతరత్రా సమాచారం కోసం ప్రొఫెసర్ కె ఉమామహేశ్వరి (9949500753)ని సంప్రదించాలని లేదా గీతమ్‌ఎఫ్‌ఎస్‌టిఎడ్రరిడాఫ్‌జిమెయిల్.కమ్ కు ఈ-ఈమెయిల్ చేయాలని శుక్రవారం నాడొక ప్రటకలో పేర్కొన్నారు.

మండలంలో పింఛన్ పత్రాల పంపిణీ

న్యాల్‌కల్, ఆగస్టు 19, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం 57 సంవత్సరాల వయసు నిండిన వారికి వృద్ధాప్య పించన్లు మంజూరు చేయడంతో శుక్రవారం న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో లబ్దిదారులకు ఫించన్ దృవపత్రాలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి, అర్హులకు సంక్షేమ పథకాల అమలు టిఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షురాలు అంజమ్మ, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, ఎంపిడిఓ సుమతి, సర్పంచ్ శివశంకరయ్యస్వామి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు విఆర్‌ఏల వినతి...

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన హామీలు అమలయ్యేలా సిఎంతో చర్చించాలని వినతి చేస్తూ మండల విఆర్‌ఏలు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు శుక్రవారం వినతి పత్రం అందచేశారు. న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు విఆర్‌ఏలు వినతి పత్రం అందించి తమ సమస్యలు పరిష్కారం అమలయ్యేలా చూడాలని మండల విఆర్‌ఏల సంఘం అధ్యక్షులు అంజన్నతో కలిసి విఆర్‌ఏలు వినతిపత్రం అందచేశారు.

20న ఫ్రీడం రన్

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 19, ప్రభాతవార్త:

భారత 75 స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మెదక్ జిల్లా సహకార బ్యాంకు ఉద్యోగులు ఈ నెల 20వ తేదీన ఉదయం 8 గంటలకు సంగారెడ్డి ఇన్స్ ఫేక్షన్ బంగ్లా (ఐబి) నుండి డిసిసి బ్యాంక్ వరకు ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు శుక్రవారం నాడొక ప్రకటలో తెలిపారు.

రైతులను పట్టించుకోని ప్రభుత్వం

రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్

సదాశివపేట. ఆగస్టు 19, ప్రభాతవార్త: తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20రోజులుగా కురిసిన భారీవర్షాలకు పత్తి, సోయా, మక్క, పెసర, మినుము, జోన్న పంటలు చాలా వరకు దెబ్బతిన్నాయని అందకు ఎకరాకు 20వేలు పంట నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏ మాత్రం ఇప్పటి వరకు పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై కపటప్రేమ చూపిస్తున్న ప్రభుత్వాలు పెట్టుబడులు పెరిగి ఎరువుల ధరలు పెరిగి రైతులు నష్టపోయిన ప్రభుత్వాలు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎకరాకు 20వేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు పంట నష్టపరిహారం వెంబడే చెల్లించేవారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం రైతులను పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో రైతు నాయకులు రవీందర్, నిజామ్, అర్జున్‌రావు, సంగిశెట్టి, బస్వరాజ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పృథ్వీరాజ్

విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

రెండవ రోజు కొనసాగిన ఆటల పోటీలు

మనూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ ఆధ్వర్యంలోమండంలోని బోరంచ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. వాలీబాల్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. బాలుర వాలీబాల్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలచిన మనూర్, బోరంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నిలిచాయి. షాట్‌పుట్, రన్నింగ్ పోటీల్లో మనూర్, బోరంచ, , ఎల్గోయి పాఠశాలలు నిలిచాయి. కార్యక్రమంలో విజేత జట్లకు ఎంపిడిఓ శాజీలోద్దీన్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బోరంచ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, గ్రామ సర్పంచ్, భవిష్య భారత్ ప్రాజెక్టు మేనేజర్ వినయ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

ఝరాసంగం, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఆజాదిక అమృత్ మహోత్సవం సంబరాలలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపిడి జయదేవ్ అధ్వర్యంలో శుక్రవారం రోగులకు వివిధ రకాల పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జెడ్పిసిఈవో ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌లు హజరై ఏపిడి జయదేవ్‌ను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు మరోన్నో చేయాలని కోరారు. అనంతరం రోగులకు అన్నదానం చేశారు. జయదేవ్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో వైద్య సిబ్బంది చేసిన సేవలు ఎనలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుజాత, తహసీల్దార్ తారాసింగ్, ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, ఎంపిపి దేవదాస్, ఈదులపల్లి సర్పంచులు బస్వరాజ్‌పాటిల్, మోహన్‌రెడ్డి, బర్థిపూర్ ఎంపిటిసి రాజు, పంచాయతీ కార్యదర్శులు, ఎపిఎం బాలకృష్ణ, ఏపిఓ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో...

కంది, ఆగస్టు 19, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వజ్రోత్సవాలను పురష్కరించుకుని శుక్రవారం రోగులకు పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్ నవీన్‌కుమార్, హెచ్ఇఓ మీర్ సానాహుల్ హక్, జె వనజ, ప్రశంత్‌రెడ్డి, సువర్ణ తదితరులు ఉన్నారు.

కంట్లిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జయంతి వేడుకలు

కంగ్టి, ఆగష్టు 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆయా పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా జన్మదినాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు చిన్నికృష్ణుడుగా, గోపికలను తయారుచేసి ర్యాలీ నిర్వహించారు. లిటిట్ స్టార్ స్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులను అందగా తయారుచేసి పాఠశాలనుండి సుభాష్ చంద్రబోస్ చౌక్ వరకు విద్యార్థులకు నృత్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, చిన్నారులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సహంగా పాల్గొన్నారు.

మెదక్ పట్టణంలో...

మెదక్ అర్బన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:

శ్రీ సరస్వతి శిశుమందిర్, మెదక్ పాఠశాల యందు నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత శైక్షణిక్ ప్రముఖ్ కృష్ణమాచార్యులు, బెజగం శంకర్, కాశినాథ్, గంజి శ్రీనివాస్, చోళ పవన్, మెంగని నారాయణ, బాపోల్ల సుధకార్, ఆకుల బాలయ్య, ప్రధానోపాధ్యాయులు సుధారాణిలు పాల్గన్నారు. పిల్లలు శోభాయాత్రగా వివిధ రకాల వేషాధారణలతో పురవీధులలో ప్రజలను ఆకట్టుకున్నారు.

శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే

రామచంద్రాపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త:

శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో పురస్కరించుకొని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణుడి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అశోక్‌నగర్‌లో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్టజన్మాష్టమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ కలిసి మెలిసి ఉంటూ ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఢీకొన్న ద్విచక్ర వాహనాలు
ఒకరి మృతి

సంగారెడ్డి టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జిల్లావిద్యుత్ శాఖ కార్యాలయం వద్ద శుక్రవారం చోటుచేసుకున్న ద్విచక్రవాహనాల ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోపలీసుల కథనం ప్రకారం... పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన బిహెచ్ఇఎల్ రిటైర్డ్ ఉద్యోగి, నీరుడి యాదయ్య ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా ఆస్పత్రిలో చికిత్స అందుకుంటూ మృతి చెందాడన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా దళితుల హక్కుల కోసం పోరాటాలు చేశారని, యాదయ్య మృతి తీరని లోటని కాలనీవాసులు విచారం వ్యక్తంచేశారు.

పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జహీరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం 57 ఏళ్లు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయడంతో శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జహీరాబాద్‌తో పాటు కోహీర్ మండలంలో లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను పంపిణీ చేశారు. జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామంలో, కోహీర్ మండలంలోని బిలాల్‌పూర్, బడంపేట గ్రామాల్లో లబ్ధిదారులకు ఆయన మంజూరు దృవపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు అందచేస్తున్న పథకాలపై వివరించారు. ఆయా కార్యక్రమా ల్లో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు యంజి రాములు, సర్పంచ్ జ్యోతి మోహన్, ఎంపిటిసి సభ్యులు స్వరూప, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటి సభ్యులు రామకృష్ణ, ఎంపిడిఓ సుమతి, ఆయా గ్రామాల ప్రజా